కబ్జా కోరల్లో ఏఎమ్మార్పీ కాలువలు

- ఏకంగా ఫెన్సింగ్ నిర్మాణం
- చివరి భూములకు అందని సాగు నీరు
- ఇబ్బందులు పడుతున్న రైతులు


కేశరాజుపల్లిలో మిర్యాలగూడ రోడ్డు వెంట ఆక్రమణకు గురైన ఏఎమ్మార్పీ కాలువ

రామగిరి(నల్లగొండ) : ఏఎమ్మార్పీ ప్రాజెక్టు ద్వారా ఉదయ సముద్రం నుంచి తిప్పర్తి మండలంలోని పలు గ్రామాలకు వ్యవసాయానికి కాలువల ద్వారా సాగునీరు అందుతోంది. ప్రధాన కాలువలకు అనుబంధంగా ఉన్న లింకు కాలువల ద్వారా పంట పొలాలకు సాగు నీరు సరఫరా అవుతోంది. అయితే కొంతమంది కబ్జాదారులు కాలువ వెంట ఉన్న భూములను ఆక్రమించుకుని దున్నుకుంటున్నారు. మరి కొందరూ ఏకంగా కాలువల ఆక్రమణలకే పాల్పడుతున్నారు. ఇలా చేయడం వల్ల చివరి భూముల రైతులకు నీరు అందక పంటల సాగు కష్టతరమవుతోంది.

తిప్పర్తి మండలంలో మూడు ఏఎమ్మార్పీ కాలువలు

తిప్పర్తి మండలంలో మొత్తం మూడు ఏఎమ్మార్పీ కాలువల ద్వారా వ్యవసాయానికి సాగు నీరు అందుతోంది. డీ 37, డీ 39, డీ 40 మూడు ఏఎమ్మార్పీ కాలువలు తిప్పర్తి మండలం గుండా ప్రవహిస్తున్నాయి. డీ 37 కాలువ 7 నుంచి 8 కిలో మీటర్ల పొడవు ఉంది. దీని పరిధిలో 3 నుంచి 4 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. డీ 39 కాలువ 16 కిలో మీటర్లు ఉండగా 10 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. డీ 40 కాలువ 17 కిలో మీటర్లు ఉండగా దీని ద్వారా మండలంలో 18 వేల ఎకరాలకు సాగు నీరు అందుతోంది.

కబ్జాలకు గురవుతున్న కాలువలు

తిప్పర్తి మండలంలో ఏఎమ్మార్పీ కాలువలకు అనుబంధంగా లింకు కాలువలు ఉన్నాయి. ఈ లింక్ కాలువల నుంచి ఆయకట్టుకు సాగు నీరు అందుతోంది. అయితే కొందరు ఏకంగా కాలువలనే ఆక్రమించుకుంటున్నారు. కేశరాజుపల్లి పరిధిలో మిర్యాలగూడ రహదారికి ఆనుకుని ఉన్న భూమి గుండా లింకు కాలువ ప్రవహిస్తోంది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కాలువను ఆక్రమించుకుని ఏకంగా సిమెంట్ గోడ నిర్మించాడు. ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించి కాలువలు కబ్జాలకు గురి కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

నోటీసులు పంపాం

కేశరాజుపల్లి రెవెన్యూ పరిధిలో మిర్యాలగూడ రహదారి వెంట డీ 37 కాలువ నుంచి లింకు కెనాల్ ప్రవహిస్తోంది. లింకు కెనాల్‌ను ఆక్రమించుకుని ఆ వ్యక్తి భూమి చుట్టూ సిమెంట్ గోడతో ప్రహరీ నిర్మించాడు. ఇరిగేషన్ శాఖ తరఫున భూయజమానికి నోటీసులు పంపాం. గోడను తొలగించాలని భూమి యజమానిని ఆదేశించాం.

– సుభాష్, ఇరిగేషన్ ఏఈఈ

మౌలిక వసతుల కల్పనకు కృషి


చిట్యాల : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండలంలోని చిట్యాల–శాపల్లి–వనిపాకల, మాండ్ర, తిరుమలగిరి, జువ్విగూడెం మీదుగా ఐదు కోట్ల ముప్పయి లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న ఆర్అండ్‌బీ బీటీ రోడ్డు మరమ్మతు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు మరమ్మతు పనులను వేగవంతంగా చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులు తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కర్నాటి ఉప్పల్‌రెడ్డి, ఏళ్ల సత్యనారాయణరెడ్డి, మెండె సైదులు, ఉపేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యులు

చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన ఇద్దరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల తోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకటో వార్డు సభ్యుడు కట్టంగూరి సతీష్, ఏడో వార్డు సభ్యుడు శివకోటి సతీష్‌యాదవ్, వివిధ పార్టీల, సంఘాల నాయకులు దుర్గం శ్రీశైలం, మేడి నరేష్, పీకే లింగస్వామి, దుర్గం మంగమ్మ, నడింపల్లి సత్తమ్మ తోపాటు మరికొందరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కర్నాటి ఉప్పల్‌రెడ్డి, ఏళ్ల సత్యనారాయణరెడ్డి, మెండె సైదులు, మేడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

నార్కట్‌పల్లి : మండల కేంద్రలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. అదేవిధంగా నార్కట్‌పల్లి మండలంలోని జువ్విగూడెం గ్రామంలో రూ.5.50 కోట్ల వ్యయంతో చేపడుతున్న చిట్యాల–శాపల్లి వయా జువ్విగూడెం, వనిపాకల, మాండ్ర, తిరుమలగిరి, ఆర్అండ్‌బీ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ సూదిరెడ్డి ప్రేమలత తదితరులున్నారు.

క్లుప్తంగా

సదుపాయాలు కల్పించాలి


గుత్తాకు బొకే అందిస్తున్న కాలనీవాసులు

నల్లగొండ టూటౌన్ : డీవీకే రోడ్డులోని వినాయక హౌజింగ్‌బోర్డు కాలనీలో సీసీ రోడ్లు వేయాలని, పార్కులో మౌలిక సదుపాయాలు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కాలనీలో 350 నివాసాలు ఉన్నాయని, పార్కుకు కేటాయించిన రెండు ఎకరాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు ఐతగాని స్వామిగౌడ్, నూనె రవీందర్ తదితరులు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ఆ గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప నర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

శాలిగౌరారం : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 18న నిర్వహించనున్న రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌కు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పాకాల సతీష్, పెరుమాండ్ల నరేశ్, లోడంగి మహేశ్, రమేశ్, అనిల్, గణేశ్, అంజి, సాయి, నాగరాజు, వినయ్, ఉపేందర్, సంపన్న, లింగరాజు, నితిన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత


నగదు అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన చిన్నం బీరయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి ఆ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో చదువుకున్న 1998–99 ఎస్సెస్సీ బ్యాచ్ స్నేహితులు బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. వారు సేకరించిన రూ.73 వేల నగదును సోమవారం చిన్నం బీరయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాతి శ్రీనివాస్, మహంకాళి లింగస్వామి, చెరుకు పాండు, బొంతల నరేందర్‌రెడ్డి, మంకాల శేఖర్, బుట్టి వెంకటేష్, రామ్‌కుమార్, ఈశ్వర్, శ్రీను, నవీన్, నిరంజన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ


పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ

మర్రిగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2023–24 విద్యా సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలను సోమవారం ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఎంఈఓ గురువారావు, ప్రధానోపాధ్యాయులు పోలె లింగయ్య, శ్రీను, కృష్ణయ్య, సైదులు, పీఆర్‌పీలు చంద్రయ్య, కృష్ణయ్య, బిచ్యానాయక్, సైదులు, దర్గా, రమేష్, రహీంలు పాల్గొన్నారు.

కోలాట బృందానికి ఆర్థికసాయం

కట్టంగూర్ : మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో కోలాట నృత్యాలతో స్వయం ఉపాధి పొందుతున్న మహిళలకు గజ్జల కొనుగోలుకు టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్ సోమవారం పదిహేను వేల నూటా పదహారు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, నాయకులు రెడ్డిపల్లి సాగర్, కొంపల్లి యాదయ్య, రెడ్డిపల్లి స్వామి, గోపి, స్వామి, కోలాట బృందం మహిళలు ఊట్కూరి జ్యోతి, మేడి భద్రమ్మ, ఈశ్వరమ్మ, వెంకమ్మ, సుజాత పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న దైద రవీందర్

బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించాలి


నకిరేకల్ : మాట్లాడుతున్న మండల వెంకన్న

నకిరేకల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న సూచించారు. నకిరేకల్‌లో మంగళవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి గుడుగుట్ల సాయన్న, బుడిగె సైదులు, చనగాని రాములు, సీత ఆంజనేయులు, బండమీది శ్రీకాంత్, తీర్వారి మల్లేష్, చనగాని సైదులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి శ్రమించాలి

శాలిగౌరారం : బీజేపీ బలోపేతానికి పార్టీకి చెందిన ప్రతిఒక్కరూ అహర్నిశలు శ్రమించాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మండలంలోని గురజాల గ్రామంలో సోమవారం జరిగిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మండలంలోని చిత్తలూరు గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్, నాయకులు తోట యాదగిరి, వినోద్, గిరగాని యాదగిరి, భూపతి నాగరాజు, తరాల నర్సింహ, షేక్ సయ్యద్, అంజయ్య, నర్సింహ, అమరేందర్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహాజన సంపర్క్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

చండూరు : కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించనున్న మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి దర్శనం వేణుకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కాసాల జనార్దన్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు పల్లె వెంకన్న, చేపూరి యాదయ్య, సర్పంచులు బొబ్బల సంధ్యా మురళీమనోహర్ రెడ్డి, కొండారెడ్డి వెంకట్ రెడ్డి, మేకల వెంకన్న, ఉప సర్పంచులు కాటం స్వప్నశ్రీనివాస్, తులసయ్య, ఆవుల వెంకన్న, పార్టీ ప్రధాన కార్యదర్శులు నకిరేకంటి లింగస్వామి, ముదిగొండ ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ కట్ట భిక్షం, మేకల సుదర్శన్ రెడ్డి, పిన్నింటి నరేందర్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండల పరిధిలోని ఎం.గౌరారం గ్రామానికి చెందిన అంజప్ప అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. ఈ మేరకు సోమవారం బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గోన రవీందర్‌రావు గ్రామంలో రూ.10 వేలు అందజేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్ రావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, నల్లగొండ మార్కెట్ డైరెక్టర్ ఇస్లావత్ హనుమంత్ నాయక్, గోన శ్రీనివాస్‌రావు, అయితరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

4న బహిరంగ సభ

నాంపల్లి : వచ్చే నెల 4వ తేదీన భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాణిఫణి అంజాచారి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇంతవరకు రుణమాఫీ చేయలేదని విమర్శించారు. మండల కార్యదర్శి సుదన బోయిన రమేష్, జగన్, ఏరుపాక వెంకటయ్య, నరేష్, సత్తయ్య, సైదులు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నేడు రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం


హోమంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు

కనగల్ : దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 10 : 30 గంటలకు రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కల్యాణ మహోత్సవం వేదపండితులు, అర్చకుల మధ్య వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం చండీ హోమం, ఎదుర్కోళ్ల మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు అంజమ్మరామచంద్రు, అల్లుబెల్లి పూలమ్మ, ఎంపీటీసీ నకిరేంటి శైలజసైదులు, బీఆర్ఎస్ నాయకులు అల్లుబెల్లి నర్సింహారెడ్డి, నల్లబోతు యాదగిరి ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి, శ్రవణకుమారాచార్యులు, గాదె దామోదర్, మహేష్ సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు మట్టి అక్రమంగా తరలిస్తే ఉపేక్షించం


నోముల గ్రామ పెద్ద చెరువును పరిశీలిస్తున్న ఎంపీపీ శ్రీదేవి, అధికారులు

నకిరేకల్ : చెరువుల్లో మట్టిని అక్రమంగా తరలిస్తే ఉపేక్షించేది లేదని నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్ మండలం నోముల గ్రామంలో పెద్ద చెరువును సోమవారం ఆమె పరిశీలించారు. గ్రామంలో మట్టి తరలించే టిప్పర్లకు అడ్డు వస్తే చంపుతామని బెదిరించారని గ్రామస్తులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మట్టి తరలింపులో ఎవరి హస్తం ఉన్నా క్రిమినల్ కేసులు పెట్టాలని, ఇరిగేషన్ యాక్ట్ ప్రకారం ఎంత క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వారో లెక్కతేల్చి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, ఇరిగేషన్ డీఈ భూషణచారి, ఏఈ పాండు, ఎంపీటీసీ సామ మల్లమ్మ, సామ రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం


పూజలో పాల్గొన్న నాయకులు

మునుగోడు : మండలంలోని రత్తిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్, చొల్లేడు ఎంపీటీసీ వనం నిర్మలయాదయ్య, బొమ్మగోని లింగస్వామి, బొడ్డుపల్లి శేఖర్, జిట్టగోని పరమేష్, రడం నర్సింగ్‌రావు, గాదె భిక్షమయ్య, నరేందర్, శంకరయ్య, యాదయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

రామగిరి(నల్లగొండ) : మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ 5 నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ మంచినీటి పథకాల కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నిమ్మనగోటి శ్రీనయ్య, బత్తుల వెంకటేశం, సంజీవరెడ్డిలు ఉన్నారు.

ప్రభుత్వ భూమి కాపాడాలని..

మునుగోడు : మండలంలోని సింగారం గ్రామంలోని సర్వే నంబర్ 37లో గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, దానిని కాపాడాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ నరేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెల్లా వెంకటేషం, సోమగోని సంతోష్, దేప జాన్‌రెడ్డి, కట్టా రాంరెడ్డి, పగిళ్ల శ్రీనివాస్, గుర్రాల నాగయ్య., మల్లెబోయిన నర్సింహ, జినుకుంట్ల రాకేష్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని..

నాంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి ఎండీ సత్తార్‌కు పంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి వైష్ణవి, ఈరమ్మ, సులోచన, లక్ష్మమ్మ, రవి, సత్యనారాయణ, రాములు, నరేష్ తదితరులు ఉన్నారు.

నీటి సంరక్షణపై అవగాహన

కనగల్ : మండల పరిధిలోని జి యడవల్లి గ్రామంలో నెహ్రూ యువకేంద్రం, యడవల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వర్షపు నీటిని ఒడిసి పట్టడం ఎలా అనే అంశంపై కళా బృందం సభ్యులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ నీటి సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఇంటిలో నీటి గుంతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దొంతరబోయిన వెంకటేశం, వార్డు సభ్యురాలు తొరకొప్పుల లావణ్య, యూత్ అధ్యక్షుడు ముచ్చపోతుల నరేష్, సభ్యులు శ్రవణ్, ప్రసాద్, లలిత, నాగరాజు, సైదులు, గిరి, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పలలో మేడే ఉత్సవాలు

చండూరు : గట్టుప్పల మండల కేంద్రంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కోశాధికారి ఎండీ.షరీఫ్ పాష జెండా ఆవిష్కరించారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి ఎస్.వెంకటయ్య, జిల్లా అదనపు కార్యదర్శి టి. శ్రీనివాసులు, నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు పి.రాంబాబు, డివిజన్ అదనపు కార్యదర్శి ఆర్.బాలు, డిస్కం ఆర్గనైజేషన్ సెక్రటరీ బి ముత్తయ్య, డివిజన్ కోశాధికారి ఎండీ. షరీఫ్ పాష, వంగూరి వెంకన్న, ఎండీ. షజ్జు పాష తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి మేము సైతం..

- అభివృద్ధిలో భాగస్వాములవుతున్న దాతలు
- విద్యార్థులకు ఆవాసం, బస్టాండ్‌కు స్థలం, విద్యా వలంటీర్ల నియామకం
- హర్షం వ్యక్తం చేస్తున్న మర్రిగూడ మండల ప్రజలు


మర్రిగూడలో గల గ్రామభారతి


దాతలు సమకూర్చిన స్థలంలో కట్టిన బస్టాండ్

మర్రిగూడ : స్థానికంగా ఉండకపోయినా మర్రిగూడ మండల ప్రజల అవసరాలు తీర్చడానికి మేమున్నామంటూ ఎన్ఆర్ఐతోపాటు మరికొందరు దాతలు ముందుకు వచ్చి అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన గుమ్మకొండ మధుసూదన్‌రెడ్డి, గుమ్మకొండ శేఖర్ రెడ్డి అన్నదమ్ముళ్లు. వీరు ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. 1990లో తమ తల్లిదండ్రులైన గుమ్మకొండ సుదర్శనమ్మ–రంగారెడ్డి, నాయనమ్మ తాతయ్య గుమ్మకొండ రామేశ్వరమ్మ–వెంకటరాంరెడ్డి /జ్ఞాపకార్థం గ్రామభారతికి 20 ఎకరాల ఏడుగుంటల స్థలాన్ని దానం చేశారు. ఇందులో 2007వ సంవత్సరం నుంచి నిరాశ్రయులైన విద్యార్థులకు ఆవాసం కల్పిస్తున్నారు.

9 మందితో ప్రారంభమై..

9 మందితో ప్రారంభమైన ఆచార్య నాగార్జున బాలుర ఆవాసం గ్రామ భారతిలో ప్రస్తుతం 56 మంది విద్యార్థులకు ఆవాసం కల్పించడంతోపాటు వారి భవిష్యత్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నామని నిర్వాహకులు తెలుపుతున్నారు. రెండేళ్ల క్రితం గవర్నర్ తమిళిసై చేతులమీదుగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల హార్టికల్చర్ పాలిటెక్నిక్ డిప్లమో కోర్సు కళాశాలను ఇందులో ఏర్పాటు చేశారు. ఈ గ్రామ భారతిలో మోడల్ సేంద్రీయ వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మర్రిగూడ బస్టాండ్ నిర్మాణానికి.

మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన బూరుగు మల్లికార్జున్, శ్రీనివాస్, కిశోర్‌కుమార్ వారి తల్లి బూరుగు సక్కుబాయి, తాత అర్థం రాజయ్య జ్ఞాపకార్థం మర్రిగూడ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణానికి 1.35ఎకరం భూమిని రూ.2లక్షల వెచ్చించి కొనుగోలు చేసి 1999 సంవత్సరంలో దానం చేశారు. శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణంలో 25 శాతం భూమిని వీరి ఇంటి స్థలాన్ని అందించారు.

మేటిచందాపురంలో..

మేటిచందాపురం పరిధిలోని ఇందుర్తి గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాస్‌రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వేధిస్తున్న సమయంలో విద్యా వలంటీర్లను నియమించి వారికి వేతనం నిమిత్తం రూ.లక్ష, బొడ్రాయి ప్రతిష్ఠాపనకు రూ.5లక్షలు అందించారు. అదేవిధంగా శివాలయంలో నిత్య పూజ ఖర్చు కోసం మరో రూ.2లక్షలు చెల్లించారు. మండల అభివృద్ధికి దాతలు ముందుకు రావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అమ్మ జ్ఞాపకార్థం స్థలం ఇచ్చాం



మా అమ్మ జ్ఞాపకార్థం బస్టాండ్ నిర్మాణానికి స్థలం ఇచ్చాం. ప్రయాణికులకు, గ్రామస్తులకు ఉపయోగపడితే చాలు అనుకున్నాం. మా అమ్మ భౌతికంగా మా నుంచి దూరమైనప్పటికీ ఈ సేవలో మా అమ్మ ప్రతిక్షణం మాతో ఉన్నట్లుగా భావిస్తున్నాం.

– బూరుగు మల్లికార్జున్, మర్రిగూడ బస్టాండ్ స్థల దాత

ఉచిత విద్య అందిస్తున్నాం



నిరాశ్రయులైన నిరుపేద విద్యార్థులకు మూడో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గ్రామ భారతి ఆవాసంలో ఉచిత విద్య, వైద్యం, వసతి కల్పిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాల వారికి ఈ అవకాశం ఉంది.

– పలస కరుణాకర్‌గౌడ్, గ్రామ భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నార్కట్‌పల్లి : నెమ్మాని హైస్కూల్‌లో సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని నెమ్మాని హైస్కూల్‌లో చదివిన 1995–96లో ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, నార్కట్‌పల్లి రమేష్, పంగ రమేష్, డి. కైలాసం, దేవయ్య, సంపూర్ణ, లత, పద్మ, వీరమని, రమేష్ పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల జెడ్పీహెచ్ఎస్‌లో చదివిన 1995–96 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు సోమవారం చిట్యాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు రంగరాజు లక్ష్మీనర్సింహ, కె.నారాయణరావు, ఎస్.రాంప్రసాద్‌లను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, ఏరుకొండ నర్సింహ, సుంకరబోయిన నర్సింహ, ఎల్లంకి లింగస్వామి, వనమాల రమేష్, పాలకూరి నర్సింహ, పాకాల మల్లేష్, మెరుగు లింగస్వామి, స్వప్న, ఫరీన్, సరోజ, జుబేద, రాధ పాల్గొన్నారు.


చిట్యాల : సమ్మేళనంలో పాల్గొన్న ఉరుమడ్ల హైస్కూల్ పూర్వ విద్యార్థులు

వీఓఏల ముందస్తు అరెస్ట్

రామగిరి(నల్లగొండ) : హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే బహిరంగ సభకు వెళ్లకుండా తిప్పర్తిలో వీఓఏలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రాల మంగమ్మ, సైదులు, నాగరాజు, సునీత, సామ్రాజ్యం, అశ్విని, రమణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల ముందస్తు అరెస్ట్

చిట్యాల : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే వీఓఏల ధర్నాకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులును సోమవారం చిట్యాల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఓఏలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

ఉచిత వైద్యశిబిరం

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామంలో సోమవారం నవ్య చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంలోని 75 మందికి బీపీ, షుగర్, గుండె, కిడ్నీ తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు పులిగిల్ల అభిరామ్ మాట్లాడుతూ ఈ నెల 30న బొప్పారం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, సొసైటీ ఉపాధ్యక్షులు పులిగిళ్ల సురేష్, సతీష్, నరేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.